క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీతోనే ముస్లింల అభ్యున్నతి



ప్రచారం చేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: ముస్లిం మైనారిటీల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, జామియా మసీదు అధ్యక్షుడు ఖాశింబేగ్ పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఖబరస్తాన్ ఏరియాలో ముస్లిం మైనారిటీ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. కోఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్ షబ్బీర్‌అహమ్మద్, కౌన్సిలర్ వాహిద్, హాజీ వహబ్, మాబాష, తదితరులు పాల్గొన్నారు.

పార్థ నోరు అదుపులో పెట్టుకో..



మాట్లాడుతున్న యువనేత మనోజ్‌కుమార్ రెడ్డి

ఆదోని టౌన్: ఆదోని రాజకీయాలు వేరు. స్థానికులకే ప్రాధాన్యతనిస్తారు. స్థానికేతరులను చిత్తుగా ఓడిస్తారని యువనేత మనోజ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన మంగళవారం పట్టణంలోని 18వ వార్డు సుంకులమ్మవ్వ గుడి వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి పార్థసారథి నోటికి ఏదొస్తే అది మాట్లాడడం తగదన్నారు. డాక్టర్ వృత్తిలో ఉంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, మతం పేరు చెప్పుకొని ఓట్లు అడగడం భావ్యమా అంటూ ప్రశ్నించారు. ఆదోని అభివృద్ధి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. పట్టణ, రాష్ట్ర అభివృద్ధికి మరోసారి వైఎస్సార్‌సీపీ పట్టం కట్టాలని ఓటర్లను విన్నవించారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

ఆదోని సెంట్రల్: మండుతున్న ఎండలు, తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇందిరానగర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ తెలిపారు. మంగళవారం డిప్యూటి డీఎంహెచ్‌ఓ డాక్టర్ సత్యవతి పర్యవేక్షణలో కొత్తబస్టాండు, జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ఉదయం 11 గంటల్లోపు పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకోవాలన్నారు. బయట తిరిగే సమయంలో తలకు టోపి, లేదా గొడుగు, వదులుగా ఉండే దుస్తులు, కళ్లద్దాలు ధరించాలని సూచించారు. అనంతరం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సుపర్‌వైజర్ మేరీ, ఏఎన్‌ఎం నాగమ్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం కమిషనింగ్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఆర్వో శివనారాయణశర్మ

ఆదోని రూరల్: మే 4, 5వ తేదీల్లో కర్నూలు పార్లమెంట్ ఈవీఎం కమిషనింగ్‌కు సంబంధించి ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ సెక్టోరల్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్ట్స్ కాలేజీ సిల్వర్ జూబ్లీ హాల్‌లో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ.. ఆదోని అసెంబ్లీకి ఈవీఎంలో 11 గుర్తులు (నోటాతో కలిపి), కర్నూలు పార్లమెంట్ స్థానానికి నోటాతో కలిపి 20 గుర్తులు ఉండడం వల్ల రెండో బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. మే 2, 3వ తేదీల్లో ఆదోని అసెంబ్లీ ఈవీఎం కమిషనింగ్, 4, 5వ తేదీల్లో కర్నూలు పార్లమెంట్‌కు ఈవీఎం కమిషనింగ్ జరుగుతుందని చెప్పారు. తహసీల్దార్ హసీనాసుల్తానా, డీఎల్‌పీఓ వీరభద్రప్ప, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తీర్చండి

ఆదోని రూరల్: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దానమ్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయశేఖర్‌రావు, డీఎల్‌డీఓ నాగేశ్వర రావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అజెండాలో పలు అంశాలపై చర్చలు జరిగాయి. చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని, ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా నిధులు కేటాయించి సమస్య పరిష్కరించాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

పింఛన్ల పంపిణీ పక్కాగా చేపడతాం

గోనెగండ్ల: మే నెలకు సంబంధించి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పక్కాగా చేపడతామని ఎంపీడీఓ సోనిబాయి తెలిపారు. ఆమె మంగళవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 9,238 మంది పింఛను లబ్ధిదారులున్నట్లు చెప్పారు. మే 1న డీబీటీ ద్వారా 7,006 మందికి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ నగదు జమచేస్తారని, మిగతా 2,232 మంది దివ్యాంగులు, వృద్ధులు, టెక్నికల్ సమస్యలున్న వారికి ఇంటివద్దకే పింఛన్లు పంపిణీ చేస్తారని వివరించారు. పింఛన్ కోసం సచివాలయాల వద్దకు రావాల్సిన అవసరం లేదన్నారు.

జగనన్న హామీలకు తిరుగుండదు



గువ్వలదొడ్డిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ఎమ్మిగనూరురూరల్: వైఎస్ జగనన్న మాట ఇచ్చారంటే ఎంత కష్టమొచ్చినా నెరవేర్చి తీరతారని, అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పిలుపునిచ్చారు. ఆమె మంగళవారం మండల పరిధిలోని గువ్వలదొడ్డి, పెసలదిన్నె, గార్లదిన్నె, ఎస్.నాగలాపురం, మసీదుపురం, మాచుమాన్‌దొడ్డి గ్రామాల్లో సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, వీరశైవ లింగాయితీ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్, మండల కన్వీనర్ బీఆర్.బసిరెడ్డితో పాటు స్థానిక నాయకులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఆమెకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కొనసాగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తెలుగుదేశం పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలు గుప్పిస్తున్నారని, గతంలో వారు చేసిన మంచిని వివరించి ఓటు అడిగే సత్తా ఆ పార్టీకి లేదని ఎద్దేవా చేశారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి విన్నవించారు. టీడీపీ నాయకులు చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలను నేరవేర్చలేకపోయారని, ఆయన మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

ఆరోగ్యశ్రీతో కార్పొరేట్ వైద్యం

ఆరోగ్యశ్రీ ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి పేర్కొన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే వైద్యరంగంలో సంస్కరణలు తీసుకొచ్చారని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఎంపీపీ గొల్ల కేశన్న, బీఎస్.నాగరాజు, భీమిరెడ్డి, సర్పంచ్ భీమక్క, ఎంకప్ప, సుధాకర్, మల్లికార్జున, రసూల్, జయన్న తదితరులు పాల్గొన్నారు.



బుట్టారేణుక సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ కౌన్సిలర్ తదితరులు



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన కనకవీడు పేట గౌడు కుటుంబాలు



వైఎస్సార్‌సీపీలో చేరిన మల్కాపురం టీడీపీ నాయకులు

టీడీపీకి కోలుకోలేని షాక్

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మిగనూరుతో పాటు పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని సూచించారు. టీడీపీ కూటమి గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని, ప్రజలు ఆ కూటమిని నమ్మడం లేదన్నారు.

- ఎమ్మిగనూరు 24వ వార్డుకు చెందిన టీడీపీ మాజీ కౌన్సిలర్ హరిప్రసాద్‌రెడ్డితో పాటు తిమ్మారెడ్డి, మధుమోహన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, వడ్డె ఆంజనేయులు, మంజు తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు.
- నందవరం మండలం కనకవీడుకు చెందిన గౌడు వర్గం కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. నాయకులు బసవరాజ్‌గౌడ్, ఏరూరు వీరేష్ గౌడ్, ప్రకాష్‌గౌడ్, రామన్న గౌడ్, బసన్నగౌడ్‌తో పాటు 80 మంది ఆ పార్టీలో చేరారు.
- జోన్ కుర్ని సంక్షేమ సంఘ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను కలిసి మద్దతు తెలిపారు. ఆ సంఘం అధ్యక్షుడు బండెకి హరిప్రసాద్, ఉపాధ్యక్షుడు మైలే లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.
- వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి ఆధ్వర్యంలో మల్కాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జకరయ్య, లోకయ్య, స్వామిదాసు, దేవదాసు, శాంసన్ తదితరులు ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.
- మున్సిపల్ వైస్‌చైర్మన్ నజీర్‌అహమ్మద్ ఆధ్వర్యంలో పట్టణంలోని 4, 17, 33వ వార్డులకు చెందిన నాగరాజు, పెద్ద రంగా, విజయ్, మహబుబ్, వీర, శేఖర్, నాగలక్ష్మి, భవానితో పాటు 300 మంది పార్టీలో చేరగా వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.
- గోనెగండ్ల మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అర్జున్, వెంకటేష్, మల్లేష్, నాగరాజు, రాముడు, శేషన్నతో పాటు 150 మంది టీడీపీని వీడి బుట్టా రేణుక సమక్షంలో వైఎస్ఆర్‌సీపీ గూటికి చేరారు.



వైఎస్సార్‌సీపీ గూటికి చేరిన ఎమ్మిగనూరు టీడీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్న పిల్లిగుండ్ల గ్రామ నాయకులు

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి



ఆదోని 18వ వార్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని టౌన్: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఐదేళ్ల పాలనలో ఆదోనిలో పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు పేదల దరికి చేరాయన్నారు. 14 ఏళ్ల టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. మంగళవారం పట్టణంలోని 18, 19 వార్డుల పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి ఓటు అభ్యర్థించారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ పక్కనే ఉన్న సుంకులమ్మగుడి సర్కిల్‌లో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు నాయకులు చలపతి, చిన్నా, మధు జేసీబీతో గజమాల వేసి అభిమానాన్ని చాటుకున్నారు. ప్రచార రథం పైనుంచి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో చెప్పుకోవడానికి ఆదోనిలో ఒక్కటి కూడా అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. కల్లిబుల్లి మాటలతో కాలయాపన చేశారే తప్పా ప్రజా సంక్షేమానికి తూట్లు పొడిచారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శ పాలన కొనసాగిస్తున్నారన్నారు. తాగునీటి వసతి, బైపాస్ రోడ్డు, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఉర్దూ బాలికల వసతిగృహం, కళాశాలలను మంజూరు చేశారని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోతో అన్ని వర్గాల అభివృద్ధికి పాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. టీడీపీ మేనిఫెస్టోను ఎవరూ నమ్మడం లేదన్నారు. బీజేపీ అభ్యర్థి పార్ధసారథి స్థానిక ప్రజలను ప్రలోభాలకు గురిచేయడం సబబు కాదన్నారు. ఎక్కడ అవినీతి జరిగిందో నిరూపించాలని సవాల్ విసిరారు. బీసీలంటే అమితమైన ప్రేమ అని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు చెప్పడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. 2004లో బీసీ మహిళ గుడిసె క్రిష్ణమ్మ ఆదోని ఎమ్మెల్యేగా పోటీ చేస్తే స్వయానా పక్కన ఉంటూ ఉన్నతవర్గాల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించిన విషయం మరిచావా అని ప్రశ్నించారు. కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

ఆదోని రూరల్: ఆదోని సెబ్ సీఐ విన్నీలత, డీటీఎఫ్ సీఐ నరసనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రణమండలకొండ, ఎల్లమ్మ కొండ పరిసర ప్రాంతాల్లో ఐదు నాటుసారా స్థావరాలపై దాడులు చేసి 4,600 లీటర్ల బెల్లం ఊట, 60 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేసి ముగ్గురిపై కేసు నమోదు చేశారు.



విస్తృత ప్రచారం

జగనన్నతోనే సంక్షేమ పాలన



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పి.మురళీమోహన్ రెడ్డి

కోసిగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సంక్షేమ పాలన కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం కోసిగి మండలంలోని డి.బెళగల్, చిన్నభూంపల్లి, పెద్ద భూంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గత ఐదేళ్లుగా జగనన్న సారథ్యంలో రాష్ట్రంలో సుభిక్ష పాలన అందుతోందని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎంగా గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు బెట్టనగౌడ, శ్రీనివాస రెడ్డి, మహంతేష్ స్వామి, జగదీష్ స్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండల పరిధిలోని సాతనూరు గ్రామానికి చెందిన వీరేష్, చిన్నోడు (రాజు), చక్కెర రాజు, వినోద్, శాంతిరాజ్, అయ్యప్ప కుటుంబసభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. సోమవారం టీడీపీ నాయకులు వారిని ప్రలోభపెట్టి తీసుకెళ్లగా ఒక్క రోజుల్లో తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరడం గమనార్హం.

బాబు హామీలు కాగితాలకే పరిమితం

పెద్దకడబూరు: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఇచ్చే మోసపూరిత హామీలనూ ఎవ్వరూ నమ్మడం లేదని, ఆయన హామీలు కాగితాలకే పరిమితమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఆయన మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అమలు చేయలేని హామీలతో మోసం చేసేందుకు వచ్చే టీడీపీ నాయకులను నమ్మవద్దని సూచించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో కుల మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు గుర్తుచేశారు. ప్రజలందరూ జగనన్నకు అండగా ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మణేగారి రవీంద్ర, విజయేంద్రరెడ్డి, రవిచంద్రరెడ్డి, రామాంజినేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నతుంబళంలో వృద్ధులను ఓట్లు అభ్యర్థిస్తున్న వై.ప్రదీప్‌రెడ్డి

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న బుట్టా ప్రతుల్

గోనెగండ్ల: మీ చల్లని దీవెనలు అందించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని, ఎమ్మెల్యేగా బుట్టా రేణుకను అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుట్టా ప్రతుల్ ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మంగళవారం ఉదయం అలువాల గ్రామంలో, సాయంత్రం హెచ్.కైరవాడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న మరోసారి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పాలన, అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కూటమిగా వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతల మాయమాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. అలువాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, నాయకులు బందెనవాజ్, భాస్కర్ రెడ్డి, మన్సూర్, రవికుమార్, దొరబాబు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని 27వ వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకురాలు బుట్టా సాహితి, రాష్ట్ర కుర్ణికరికల కార్పొరేషన్ చైర్మన్ బుట్టా శారదమ్మ, వార్డు ఇన్‌చార్జ్ కె.శివన్న, బాబుఖాన్, శ్రీధర్‌రెడ్డితో కలిసి వార్డు పరిధిలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బుట్టా రేణుకను గెలిపించాలని విన్నవించారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే

ఎమ్మిగనూరురూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక విజయం కోసం ఆమె కోడలు సాహితి పట్టణంలోని 7వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికీ తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నేరవేర్చే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమాభివృద్ధి కోసం మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు సునీల్‌కుమార్, ఎరుకుల సూరి తదితరులు ఉన్నారు.



7వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా సాహితి

మాటకు కట్టుబడడమే జగనన్న నైజం



గుడికంబాళిలో ప్రజలతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

మంత్రాలయం/కౌతాళం: ఇచ్చిన మాటకు కట్టుబడడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నైజమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఉద్ఘాటించారు. ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కౌతాళం మండలంలోని మేళిగనూరు, నదిచాగి, కుంబళనూరు, కుంబళనూరు క్యాంపు, గుడికంబాళి, మరళి, వల్లూరు, హాల్వి, తిప్పలదొడ్డి, కరణి, మల్లనహట్టి, చిర్తపల్లి గ్రామాల్లో పర్యటించారు. మేళిగనూరు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో పేర్కొన్న 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. అధికారం దాహంతో టీడీపీ నేత చంద్రబాబు అమలుకు సాధ్యంగాని హామీలతో మేనిఫెస్టో విడుదల చేశారని ఆరోపించారు. ఇచ్చిన మాటపై నిలబడటం చంద్రబాబు జీవిత చరిత్రలోనే లేదని విమర్శించారు. నమ్మిన వారిని ముంచడం తప్ప ప్రజలకు మేలు చేయాలన్న తత్వం చంద్రబాబులో ఏకోశాన లేదన్నారు. ఓటమి భయంతోనే కూటమిగా ఏర్పడి పోటీకి వచ్చారని ఎద్దేవా చేశారు. ఎంతమంది గుంపులుగా వచ్చినా జగనన్న విజయాన్ని అడ్డుకోవడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమను విజయపథంలో నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు. టీడీపీ అభ్యర్థి ఎస్.రాఘవేంద్రరెడ్డి వాస్తవ విరుద్ధంగా ఆరోపణలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. మండల కన్వీనర్ ప్రహ్లాదచారి, నాయకులు దాట్ల కృష్ణంరాజు, యువ నాయకులు మహేంద్రరెడ్డి, ఏకాంబర్‌రెడ్డి, బసవధని, రామన్నగౌడ్, చక్రవర్తి, వెంకన్నబాబు, రాజశేఖర్, బుచ్చిరాజు, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఓటుతోనే బంగారు భవిష్యత్తు



ఆదోనిలో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్, రెవెన్యూ, పోలీసు అధికారులు

ఆదోని అర్బన్: ఓటుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆదోని సబ్‌కలెక్టర్, ఎన్నికల అధికారి శివనారాయణశర్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి మున్సిపల్ ఆఫీసు వరకు మున్సిపల్, సెక్టోరల్, పోలీసు అధికారులు, బీఎల్‌వోలు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందితో కలిసి బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. బాధ్యతగా ఓటు వేస్తే అభివృద్ధిలో భాగస్వాములైనట్లేనని, విస్మరిస్తే ప్రశ్నించే హక్కును కోల్పోతామన్నారు. ట్రైనీ డీఎస్పీ ధీరజ్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసలు



పార్టీలో చేరిన కార్యకర్తలతో వై.సీతారామిరెడ్డి

పెద్దకడబూరు: మండల పరిధిలోని హులికన్వి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మంగళవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. హెబ్బటం నల్లారెడ్డి, ఈరన్న, జయప్ప, బసప్ప, నరసరెడ్డి, నారాయణ, వీరేష్ తదితరులు పార్టీలో చేరగా టీటీడీ బోర్డు సభ్యుడు వై.సీతారామిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండలాధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని టీడీపీ అధిష్టానం తీరుతో విసుగుచెంది పార్టీ వీడినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆదోని మెయిన్‌బ్రాంచ్, ఆదోని, కర్నూలు జిల్లా

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)
రూల్ 4, 8 (1) మరియు 8(2) క్రింద (చర మరియు స్థిరాస్తుల కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆదోని మెయిన్ బ్రాంచ్, ఆదోని, కర్నూలు జిల్లా** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **09-02-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, **రుణగ్రహీత: శ్రీ వంశీకృష్ణ కొట్నూరు తండ్రి శ్రీ కె. రామ్మూర్తి,** ఇ.నం.21/405/9, ఆర్టీసీ కాలని, ఆదోని తాలూకా మరియు మండలం, కర్నూలు జిల్లా **(మరణించిన రుణగ్రహీత(ల) న్యాయవారసుల పేరు మరియు చిరునామా), ఖాతా నం: 37617415753-HL** వారిని డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **09-02-2024** నాటికి మొత్తం **రూ.20,74,340/- (ఇరవై లక్షల డెబ్బైనాలుగు వేల మూడువందలనలభై రూపాయలు మాత్రమే)**తో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున **10-02-2024** నుండి వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించేందుకు కూడా మీరు బాధ్యులై ఉన్నారు.

రుణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ బ్యాంక్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు **26-04-2024**న **స్వాధీనం** చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు/ గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమగు సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

"సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు తన బకాయి మొత్తాన్ని సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం బహిరంగ వేలం ప్రకటన లేదా కొటేషన్లు కోరుతూ ప్రకటన లేదా బహిరంగ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి టెండరు ప్రకటన ప్రచురణ తేదీలోగా ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలెను." (i) సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్‌చే బదిలీ చేయబడవు, మరియు (ii) ఈ ఉప-సెక్షన్ క్రింద అట్టి మొత్తం చెల్లించేలోగా ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఏదేని చర్య తీసుకున్నట్లయితే, సెక్యూర్డ్ ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఎలాంటి తదుపరి చర్య తీసుకోబడదు.

సదరు ఆస్తులతో వ్యవహరించరాదనియూ, సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారములైనా మొత్తం **రూ.20,74,340/-** + కాంట్రాక్చువల్ రేటు వంతున వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆదోని మెయిన్ బ్రాంచ్, ఆదోని, కర్నూలు జిల్లా** చార్జ్‌కు లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తి వివరణ

శ్రీమతి జి. పద్మావతి భర్త శ్రీ కె. రామ్మూర్తి పేరున గల, SRO ఆదోని వద్ద నమోదైన టైటిల్ డీడ్ డాక్యుమెంట్ నం.105/2018 తేది 05-01-2018 ప్రకారం కర్నూలు జిల్లా, ఆదోని, ఆర్టీసీ కాలని, ఇ.నం.21/405/9, ప్లాట్ నం.28, సర్వే నం.365/2లోని సమాదిత ఆస్తి యావత్తు విస్తీర్ణం: ఎ.160 చ.గజాలు, కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 32 అ., ఉత్తరం నుండి దక్షిణం: 45 అ. మరియు **సరిహద్దులు:- తూర్పు:** రోడ్డు, **పశ్చిమం:** ప్లాట్ నం.27, **ఉత్తరం:** ప్లాట్ నం.21, **దక్షిణం:** రోడ్డు.

*డాక్యుమెంట్ ప్రకారం

తేది: 26.04.2024, ప్రదేశం: ఆదోని — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్. నం.72
(APMACS చట్టం, 1995 క్రింద నమోదైనది) RBI లైసెన్స్ నం: UBD, AP, 1671 P
#XIII/172, 173, షరాఫ్ బజార్, ఆదోని - 518 301, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)
రూల్ 4, 8 (1) మరియు 8 (2) క్రింద (చర మరియు స్థిరాస్తుల కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, **శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.** యొక్క అధీకృత అధికారియైన దిగువ సంతకందారు **20-02-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి, **రుణగ్రహీత: మెసర్స్ కె. పి. రాచప్ప ప్రొప్రైటర్ శ్రీ టి. అమరేష్ తండ్రి టి. అయ్యన్న,** ఇ.నం.21/404, ఆర్టీసీ కాలని, కవర్తినగర్, ఆదోని, కర్నూలు జిల్లా, ఖాతా నం. **OD-20032095006042** వారిని సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **22-02-2024** నాటికి మొత్తం **రూ.27,56,037/- (ఇరవైఏడు లక్షల యాభైఆరు వేల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)**తో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున **23-02-2024** నుండి భవిష్యత్ వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు, మొ॥ వాటిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన బ్యాంకుకు తనఖాపెట్టిన ఆస్తులను దిగువ సంతకందారు **26.04.2024**న స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు/గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమగు సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది. అవి దిగువ విధంగా ఉన్నాయి:

"సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు తన బకాయి మొత్తాన్ని సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం కోసం ప్రకటన ప్రచురణ తేదీలోగా ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలెను." (i) సెక్యూర్డ్ ఆస్తులు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్‌చే బదిలీ చేయబడవు, మరియు (ii) ఈ ఉప-సెక్షన్ క్రింద అట్టి మొత్తం చెల్లించేలోగా ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఏదేని చర్య తీసుకున్నట్లయితే, సెక్యూర్డ్ ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఎలాంటి తదుపరి చర్య తీసుకోబడదు.

సదరు ఆస్తులతో ఎలాంటి వ్యవహారములు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో జరిపే ఎలాంటి వ్యవహారములైనా మొత్తం **రూ.27,56,037/- (ఇరవైఏడు లక్షల యాభైఆరు వేల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)**తో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు, మొ. **శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.** చార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

షెడ్యూలు-సి:

పార్ట్-I: (డాక్యుమెంట్లలో పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులు అంటే స్టాక్స్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కన్స్యూమబుల్ స్టోర్స్ మరియు స్పేర్స్‌తో సహా కరెంట్ అసెట్స్ మరియు తాకట్టుపెట్టిన చర ప్లాంట్ అండ్ మెషినరీ మొ॥వి తెలియ చేయాలి) (షెడ్యూలు 'బి')

పార్ట్-II: (తనఖా డాక్యుమెంట్లు/ డీడ్స్‌కు రిఫరెన్స్ కలిగిన డాక్యుమెంట్లలో తెలిపిన ప్రకారం బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరాలను పేర్కొనవలెను) (షెడ్యూలు 'బి')

ఆస్తుల షెడ్యూలు

1) **శ్రీ టి. అమరేష్ తండ్రి శ్రీ టి. అయ్యన్న** పేరున గల, ఎస్సార్వో ఆదోని వద్ద నమోదైన సేల్ డీడ్ నం: 920/2014 తేది 20-02-2014 ప్రకారం కర్నూలు జిల్లా, ఆదోని తాలూకా, మాండిగిరి గ్రామం, సదాపురం గ్రామపంచాయతీ, శిల్పా సౌభాగ్యనగర్, సర్వే నం.346/ఏ, ప్లాట్ నం.219లోని సమాదిత ఆస్తి యావత్తు **విస్తీర్ణం**:ఎ.- తూర్పు-పశ్చిమం: 53, ఉత్తరం-దక్షిణం: 52, ఏరియా 2756 చ.అ. లేదా 306.22 చ.గజాలు లేదా 6.31 సెంట్లు మరియు **సరిహద్దులు:- తూర్పు:** ప్లాట్ నం.330, **పశ్చిమం:** రోడ్డు, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.220

2) **శ్రీ టి. అమరేష్ తండ్రి శ్రీ టి. అయ్యన్న** పేరున గల, ఎస్సార్వో ఆదోని వద్ద నమోదైన సేల్ డీడ్ నం: 9106/2014 తేది 11-12-2014 ప్రకారం కర్నూలు జిల్లా, ఆదోని, కవర్తినగర్, ఆర్టీసీ కాలని వద్దగల ఇ.నం.21/404 కలిగిన సమాదిత ఆస్తి యావత్తు **విస్తీర్ణం:** తూర్పు-పశ్చిమం: 31, ఉత్తరం-దక్షిణం: 38, ఏరియా 1178 చ.అ. లేదా 130.88 చ.గజాలు మరియు **సరిహద్దులు:- తూర్పు:** రోడ్డు, **పశ్చిమం:** కాలనీ రోడ్డు, **ఉత్తరం:** శ్రీనివాసులు ఇల్లు, **దక్షిణం:** శ్రీనగర్ ఎస్టేట్.

*డాక్యుమెంట్ ప్రకారం

తేది: 26-04-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆదోని — శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్